అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 23, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :272 | పేజీలు :04

స్మగ్లర్ హీరోనా ?

- సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడంలేదు
- కేంద్రం నిర్ణయాలు దేనికి సంకేతం
- పుష్పపై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

04

ఏసు బోధనలు ఆచరణీయం

- అన్ని మతాల సారాంశం సమానత్వమే..
- మంత్రి కొండా సురేఖ

04



గ్రేటర్ స్కెచ్

నగరంలో ఓ ప్రజాప్రతినిధి మహాఎత్తుగడ

స్వ ప్రయోజనాల కోసం రూల్స్ బ్రేక్..

అధికారం, పలుకుబడిని ఉపయోగించి దగా..

అడిగే వాళ్లు.. అడ్డు చెప్పేవాళ్లు లేరన్న అహంకారం.. అధికారంలో ఉంటే ఏదైనా సులువేనన్న భ్రమలో నగరంలోని ఓ కీలక ప్రజాప్రతినిధి వేసిన పథకం బెడిసికొట్టింది. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధి తన స్వ ప్రయోజనాల కోసం వాళ్లను నిండా ముంచేందుకు, తీరని నష్టం కలిగించేందుకు సిద్ధపడిన వైనం బట్టబయలైంది. ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) కోసం సర్కార్ ఆమోదించిన అలైన్‌మెంట్‌ను మార్చుతూ.. ఆ ప్రాంతంలోని తన భూములకు నష్టం కలగకుండా, డిమాండ్ పెరిగేలా వ్యూహం రచించిన తీరు తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఇందుకోసం అమాయక రైతుల భూములు పణంగా పెట్టి కొత్త అలైన్‌మెంట్ తీసుకొచ్చి బలవంతంగా వాళ్లపై రుద్దిన సదరు ప్రజాప్రతినిధిపై రైతుల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్ ద్వారా పోయే భూములేంటో ముందే తెలుసుకొని పక్కా ప్లాన్ ప్రకారం అగ్గువకు వాటిని కొనుగోలు చేశారు నగరానికి చెందిన అధికార పార్టీ, ప్రభుత్వంలోని కీలక నేత. ఆ పైన తన భూముల నుంచి రోడ్డు నిర్మించొద్దని, అలైన్‌మెంట్ మార్చాలని అధికారులపై ఒత్తిడి చేశారు. కీలక ప్రజాప్రతినిధి కావడంతో చేసేదేం లేక ఆఫీసర్లు సైతం వారు చెప్పినట్లే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. అలైన్ మెంట్ మార్పునకు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. భూసేకరణ కోసం మరో మారు నోటిఫికేషన్ ఇవ్వడంతో అసలు విషయం తెలుసుకున్న రైతులు తమ భూముల కాపాడుకునేందుకు ఆందోళనలకు సిద్ధమవుతుండటం కలకలంరేపుతోంది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- ఇన్నర్ రింగ్ రోడ్ కింద పోతాయని తెలిసి భూముల కొనుగోలు
- పక్కా ప్లాన్ ప్రకారం అగ్గువకు సెటిల్‌మెంట్
- తనకు అనుకూలంగా ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పు
- అమాయక రైతుల భూములు పణంగా పెట్టి కొత్త నోటిఫికేషన్
- తనకు నష్టం కలగకుండా, జాగకు డిమాండ్ పెరిగేలా పథకం
- అసలు విషయం తెలిసి రైతులు గగ్గోలు
- మొదటి అలైన్‌మెంట్ ప్రకారమే రహదారి నిర్మించాలంటూ మొర
- ఎట్టిపరిస్థితుల్లో మార్పును అంగీకరించమంటూ హెచ్చరిక
- న్యాయపోరాటానికి సిద్ధమవుతున్న అన్నదాతలు..

కేసీఆర్‌కు పేరొస్తదని పనులను ఆపారు

05

- మాజీమంత్రి టి హరీష్ రావు
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పరిశీలన

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- దేశ ప్రజలకు కేంద్ర హోంమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- దివంగత ప్రధాని పీవీకి ఘన నివాళి

02

సోమవారం
23.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- నగరంలో ఓ ప్రజాప్రతినిధి మహా ఎత్తుగడ
- స్వ ప్రయోజనాల కోసం రూల్స్ బ్రేక్..
- అధికారం, పలుకుబడిని ఉపయోగించి దగా..
- ఇన్నర్ రింగ్ రోడ్ కింద పోతాయని తెలిసి భూముల కొనుగోలు
- పక్కా ప్లాన్ ప్రకారం అగ్గువకు సెటిల్‌మెంట్
- తనకు అనుకూలంగా ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పు
- అమాయక రైతుల భూములు ఫణంగా పెట్టి కొత్త నోటిఫికేషన్
- తనకు నష్టం కలగకుండా, జాగకు డిమాండ్ పెరిగేలా పథకం
- అసలు విషయం తెలిసి రైతులు గగ్గోలు
- మొదటి అలైన్‌మెంట్ ప్రకారమే రహదారి నిర్మించాలంటూ మొర
- ఎట్టిపరిస్థితుల్లో మార్పును అంగీకరంచమంటూ హెచ్చరిక
- న్యాయపోరాటానికి సిద్ధమవవుతున్న అన్నదాతలు..

గ్రేటర్ 'స్కెచ్'

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అడిగే వాళ్లు.. అడ్డు చెప్పేవాళ్లు లేరన్న అహంకారం.. అధికారంలో ఉంటే ఏదైనా సులువేనన్న భ్రమలో నగరంలోని ఓ కీలక ప్రజాప్రతినిధి వేసిన పథకం బెడిసికొట్టింది.
ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధి తన స్వ ప్రయోజనాల కోసం వాళ్లను నిండా ముంచేందుకు, తీరని నష్టం కలిగించేందుకు సిద్ధపడిన వైనం బట్టబయలైంది. పలుకుబడితో రైతుల పొట్ట కొట్టేందుకు పన్నిన పన్నాగం అభాసుపాలైంది. ప్రభుత్వాన్ని కూడా తప్పుదారి పట్టించిన మహా.. ఎత్తుగడ చిత్తయింది. ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) కోసం సర్కార్ ఆమోదించిన అలైన్‌మెంట్‌ను మార్చుతూ.. ఆ ప్రాంతంలోని తన భూములకు నష్టం కలగకుండా, డిమాండ్ పెరిగేలా వ్యూహం రచించిన తీరు తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఇందుకోసం అమాయక రైతుల భూములు ఫణంగా పెట్టి కొత్త అలైన్‌మెంట్ తీసుకొచ్చి బలవంతంగా వాళ్లపై రుద్దిన సదరు పజాప్రతినిధిపై రైతుల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్ ద్వారా పోయే భూములేంటో ముందే తెలుసుకొని పక్కా ప్లాన్ ప్రకారం అగ్గువకు వాటిని కొనుగోలు చేశారు నగరానికి చెందిన అధికార పార్టీ, ప్రభుత్వంలోని కీలక నేత. ఆపైన తన భూముల నుంచి రోడ్డు నిర్మించొద్దని, అలైన్‌మెంట్ మార్చాలని అధికారులపై ఒత్తిడి చేశారు. కీలక పజాప్రతినిధి కావడంతో చేసేదేం లేక ఆఫీసర్లు సైతం వారు చెప్పినట్లే ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపగా.. అలైన్ మెంట్ మార్పునకు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. భూసేకరణ కోసం మరోమారు నోటిఫికేషన్ ఇవ్వడంతో అసలు విషయం తెలుసుకున్న రైతులు తమ భూముల కాపాడుకునేందుకు ఆందోళనలకు సిద్ధమవుతుండటం కలకలంరేపుతోంది.

- అసలేం జరిగింది..

మాస్టర్ ప్లాన్ -2041 ప్రకారం.. వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిలోని రంగశాయిపేట నాయడు పంప్ కూడలి నుంచి గొర్రెకుంట, ఏనుమాముల మీదుగా ఆరేపల్లి ఔటర్ రింగ్ రోడ్ వరకు 200 అడుగల వెడల్పుతో ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) నిర్మాణానికి మొత్తం 13 కిలోమీటర్లు డిజైన్ చేశారు. ఇందులో తొలివిడతగా నాయుడు పంప్ నుంచి ఏనుమాముల వరకు 8 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రెండో విడతలో మిగిలిన 5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం గతంలోనే నోటిఫికేషన్ జారీ చేశారు. 200 ఫీట్ల వెడల్పుతో ఇక్కడ నిర్మించే ఐఆర్ఆర్ లో పోయే రైతుల భూములను అధికారులు గుర్తించి సర్వే నెంబర్లు సహా ప్రకటించారు. ఏనుమాముల నుంచి పైడిపల్లి శివారులోని ఓ టెంపుల్ పక్కనుంచి 163 జాతీయ రహదారి వరకు దీన్ని నిర్మించాల్సి ఉంది. ఈక్రమంలోనే నగరానికి చెందిన ఓ కీలక ప్రజాప్రజాప్రతినిధి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్తుందని తెలిసినా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంతంలో ఐఆర్ఆర్ నిర్మాణంలో పోయే రూ.కోట్ల విలువైన 1.15 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అంతేగాక.. ఇప్పుడు తన భూములను కాపాడుకునేందుకు ఇక్కడ గతంలో ఇచ్చిన అలైన్‌మెంట్ మార్పించారు. ఈమేరకు కుడా అధికారులు కొద్దిరోజుల క్రితం మరోమారు ఏనుమాముల - పైడిపల్లి ఐఆర్ఆర్ నిర్మాణానికి బహిరంగ నోటిఫికేషన్ జారీచేశారు.

- హాట్ టాపిక్..



మొదటి అలైన్‌మెంట్ మార్చడం, రెండో అలైన్‌మెంట్‌కు దారితీసిన పరిస్థితులు, అందుకు గల కారణాలు తెలుసుకున్న రైతులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. మొదటి అలైన్‌మెంట్ ప్రకారమే ఐఆర్ఆర్ నిర్మించాలని, రెండో అలైన్‌మెంట్‌ను ఎట్టిపరిస్థితు ల్లోనూ తాము ఒప్పుకునేది లేదని తెగేసి చెబుతున్నారు. దీంతో ఇన్నర్ రింగ్ రోడ్‌పై ఎలా ముందుకెళ్లాలో..? ఏం చేయాలో తెలియక అధికారులు మదనపడుతున్నారు. ఈక్రమంలోనే శనివారం వరకు బాధిత రైతుల నుంచి అధికారులు అభ్యంతరాలు స్వీకరించారు. అలైన్ మెంట్ మార్పుపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ తుది నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. మొత్తంగా నగరంలో కీలకంగా ఓ ప్రజాప్రతినిధి నిర్వాకంతో అమాయకులైన రైతులు ఆందోళనకు సిద్ధమయ్యే పరిస్థితి నెలకొంది. తన స్వలాభం కోసం ప్రజా ప్రతినిధి రైతులను అవస్థల పాలుచేస్తున్న వైనం నగరంలో హాట్ టాపిక్ గా మారింది. ఐఆర్ఆర్ అలైన్మెంట్ మార్పుపై ప్రభుత్వ నిఘా వర్గాలు కూడా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- దివంగత ప్రధాని పీవీకి ఘన నివాళి

అక్షరదర్బార్, హన్మకొండ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా ఇటీవల పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయిని మాట్లాడారు. అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు పోరాటం చేస్తామని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. రేపు హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖుల శ్రద్ధాంజలి

భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహరావు వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హనుమకొండ బస్టాండ్ సమీపంలోని ఉన్న మాజీ ప్రధాని పీవీ విగ్రహానికి పూలమాల వేశారు.

అరుణాచలం యాత్ర భక్తులు హ్యాపీ

- ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు

అక్షరదర్బార్, నర్సంపేట: అరుణాచలం యాత్ర భక్తులు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 20న శుక్రవారం సాయంత్రం నర్సంపేట డిపో నుంచి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో గల కాణిపాకం విగ్నేశ్వర టెంపుల్ కు చేరుకున్నట్లు తెలిపారు. తమిళనాడు లోని వెల్లూరు సిరిపురం గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం అరుణాచలం వద్ద గిరి ప్రదిక్షణ 14కిలోమీటర్లు కాలినడకన ఇంద్రలింగం, అగ్నిలింగం, యమ లింగం, వాయు, వరుణ, నైరుతి, కుబేర, ఈశణ్య లింగాలను, తర్వాత అరుణాచలేశ్వరుని దర్శించుకుని సోమవారం తిరుగు ప్రయాణమైనట్లు పేర్కొన్నారు. రిటన్ లో గద్వాల జిల్లా జోగులాంబ అమ్మవారిని, బీచుపల్లి హనుమాన్ టెంపుల్ దర్శనం భగవంతుని ఆశీస్సులతో విజయవంతంగా యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి భవానీ, యాత్రను ముందుండి నడిపించిన డీఎస్ నారాయణ, కో ఆర్డినేట్ చేసిన సముద్రాల రవీందర్, క్షేమంగా డ్రైవింగ్ చేసిన ప్రవీణ్, మహేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు..

- ఎండుతున్న పంటలు..
- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- కొత్త ట్రాన్స్ ఫార్మర్ల కోసం వందల కిలోమీటర్ల ప్రయాణం
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు
- అరిగోస పడుతున్న అన్నదాతలు

కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ ను వ్యానులో ఎక్కిస్తున్న బ్రాహ్మణపల్లి రైతులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలంలో రైతన్నలు అరిగోస పడుతున్నారు. పంట చేలల్లో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే వందల కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తోంది. తీరా ట్రాన్స్ ఫార్మర్ తీసుకువచ్చినా లంచం లేనిదే ఫిట్ చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే వెంటనే ఫిట్ చేయాల్సిన విద్యుత్ శాఖ ఏ మాత్రం పట్టించుకోకుండా మీకు అవసరమైతే మీరే వెళ్లి ఖర్చులు భరించి తెచ్చుకోండి అన్నట్లు వ్యవహరిస్తుండటం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో రైతులు తమ పంటలను రక్షించుకోవడం కోసం వేల రూపాయలు ఖర్చుపెట్టి ట్రాన్స్ ఫార్మర్లను తీసుకువస్తున్నారు. మంత్రి ఇలాకాలో విద్యుత్ శాఖ అధికారులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల కోసం ఏటూర్ నాగారం, పరకాల, ములుగు, పెద్దపెల్లి లాంటి పట్టణాలకు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ పంటలను కాపాడి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే వ్యయ ప్రయాసాలకోర్చి ట్రాన్స్ ఫార్మర్లను తీసుకువస్తే తీరా లంచం లేనిదే ఫిట్ చేయమని స్థానిక విద్యుత్ అధికారులు డిమాండ్ చేయడంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం గోల్లుమంటోంది. ఈ విషయమై స్థానిక విద్యుత్ ఏఈ వివరణకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో దుగ్గొండి మండలంలోని ఆదర్శవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి 22 వరకు జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కప్ రెజ్లింగ్ క్రీడలో గంద్రకోట వరుణ్, జూడోలో ఎస్.కమల్, ఎస్.రాహుల్, ఎస్.రిషికేష్, బి. కార్తీక్, బి.సిద్దు, సిహెచ్.కృతిక, జి.నక్షత్ర, సైక్లింగ్ క్రీడలో అడపా కౌశిక్,ఆట్య పార్థ్య క్రీడలలో ఏ. సాయి కుమార్,బి .సాయి కుమార్ బి .అక్షయ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ భిక్షపతి, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ మణికంఠ, ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొన్నారు

మాట్లాడుతున్న బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి

మంత్రికి తెలియకుండానే సిమెంట్ ఫ్యాక్టరీనా?

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గీతాబాయి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మంత్రి శ్రీధర్ బాబుకు తెలియకుండానే నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీ వస్తుందనేది ఎంతవరకు సమంజసం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతా బాయి ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా చలామణి అవుతున్న శ్రీధర్ బాబు తన నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీ రావడానికి గిరిజన భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తన సోదరుడు శ్రీనుబాబు కు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాట కోసమే దళితుల భూములను దక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయించారని ఆమె అన్నారు. దళిత గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కాస్తులో ఉన్నవారికి భూమిని ఎక్కించి పట్టాలి పించాలనే ఆమె డిమాండ్ చేశారు అలాగే మండలంలో బడా నాయకులుగా చలామనేరుతున్న నాయకుల అసైన్డ్ భూములను పేదలకు ఇప్పించాలని ఆమె అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాల్లు చిలుక సునీత, ఆనం లక్ష్మి లు పాల్గొన్నారు.

'వావిలాల'కు ఘన సన్మానం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వావిలాల వేణుగోపాల ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీఆర్పీఎస్) రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెద్దకొడేపాక పద్మశాలి సంఘ సభ్యులు వావిలాల వీరయ్య, బొద్దుల మోగిలి,మాచర్ల రవి,చందనాల. రాజేందర్, దాసరి రవి,వావిలాల రాజేందర్,మహేశ్వరం శంకర్, రంగు రాజేష్,పల్నాటి. జలందర్, ములుక రమేష్, రాకేష్,బొడ్డు. రమేష్ కొండ.రాజు శ్రీను ,భాను తదితరులు వావిలాల వేణుగోపాల ప్రసాద్ ను సన్మానించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక

- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి
- నల్లబెల్లి మండలంలో భారీగా బీజేపీలో చేరికలు

అక్షర దర్బార్, నల్లబెల్లి : కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు 20మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శులు బచ్చు వెంకటేశ్వర్ రావు,తడుక వినయ్ గౌడ్,సీనియర్ నాయకులు వల్లే పార్వతలు, బోట్ల ప్రతాప్,శక్తి కేంద్ర ఇంచార్జ్ గుర్రపు నరేష్,రంగాపురం బూత్ అధ్యక్షులు బల్ల రాజు,ఓబీసీ మోర్చా మండల ప్రధానకార్యదర్శి ఊటుకూరి చిరంజీవి,యువమోర్చ మండల అధ్యక్షులు గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు దికొండ, సునీల్, ఎస్టీమోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు, రాందాన్, మండల, నాయకులు, రాజేందర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్ట్

- 160 కిలోల గంజాయి, కారు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు సభ్యులు గల అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి నుంచి 160 కిలోల గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన తోట మాధవరావు, ఒడిషా రాష్ట్రానికి చెందిన భీమ్ ప్రసాద్ కారి, సోమరుటాక్రి , విశాఖపట్నం జిల్లాకు చెందిన మక్కువ మోసిస్ కలిసి ముఠాగా ఏర్పడి అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాలలో అమ్ముటకు స్విఫ్ట్ కారులో తీసుకొని వస్తుండగా ఘనపురం మండలం రవి నగర్ గ్రామం వద్ద ఘనపురం ఎస్సై అశోక్ వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి, కారుతో పాటు 75 సంచుల్లో ప్యాక్ చేసిన 160 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీసీఎస్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ మల్లేష్, సీసీఎస్ ఎస్ఐలు సాంబమూర్తి, రమేష్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

- కలెక్టరేట్ పరిసరాలు, ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అక్షరదర్బార్, జనగామ: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా నివేదిక ఆధారంగా మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు నిదానంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని, పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీలచే ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్

మాట్లాడుతున్న జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డీఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్మగ్లర్ హీరోనా ?

- సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడంలేదు
- కేంద్రం నిర్ణయాలు దేనికి సంకేతం
- పుష్పపై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

అక్షరదర్బార్, ములుగు: అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా ? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తంచేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీతక్క అన్నారు.

ఆదర్శలో అలరించిన జాతీయ

రైతు దినోత్సవ వేడుకలు

- గ్రామ రైతులకు ఘన సన్మానం
- ఆకట్టుకున్న ఆదర్శ అగ్రి ఎక్స్ పో

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండలకేంద్రం లోని ఆదర్శ హైస్కూల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని రైతులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. రైతులతో విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే విధానం, ఎదుర్కొనే సమస్యలు, రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆలోచింపజేశాయి. విద్యార్థులే రైతులుగా మారి పంట సాగు మొదలు నుంచి మార్కెట్ కు పంటను తీసుకెళ్లే వరకు అన్నదాతలు పడే కష్టాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్ పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక పనిముట్లు, వినూత్న పంటల సాగు, ఆధునిక

ఆదర్శ రైతుల వేషాధారణలో విద్యార్థులు

వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో AI ఇంటిగ్రేషన్ ను వివరిస్తూ ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, రైతులు కొట్టే శ్రీహరి, శేఖర్, జనార్దన్,చీమల మల్లయ్య, వెంకట్రాజం, తోట బాపు, డొంగరి రాజయ్య, గట్టయ్య, లక్ష్మణ్, , పల్నాటి రాజయ్య, మాచర్ల రాజయ్య, జక్కు వెంకటస్వామి, రమాదేవి, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఏసు బోధనలు ఆచరణీయం

- అన్ని మతాల సారాంశం సమానవత్వమే..
- మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లోని క్యాంప్ కార్యాలయం ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

అక్షరదర్బార్, వరంగల్ : ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రితోపాటు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హాజరయ్యా

మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

రు. పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సీఎస్ఐ చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు.

రైతులకు అందని

కాంటా చార్జీలు

- ఆశగా ఎదురుచూస్తున్న అన్నదాతలు
- హమాలి చార్జీలు చెల్లించాలంటూ డిమాండ్

అక్షర దర్బార్, శాయంపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వరి ధాన్యానికి సంబంధించిన హమాలీ కూలీ డబ్బులు విడుదల కావడం లేదని పలువురు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు మేరకు విక్రయించాల్సి ఉంది. ఈ క్రమంలో హమాలీలు ధాన్యం కాంటా చేసి లోడ్ చేసినందుకు గాను క్వింటాల్ కు రూ.60 చొప్పున రైతులు హమాలీలకు చెల్లించాల్సి ఉంది. రైతులు హమాలీలకు చెల్లించిన డబ్బులను ప్రభుత్వం రైతు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. కానీ ఏళ్ల తరబడి రైతుల ఖాతాలో హమాలి చార్జీలు జమ కావడం లేదని పలువులు రైతులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా హమాలీ చార్జీలు చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

హామీలన్నీ అమలు చేయాలి

- టీఆర్ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కిషన్ రావు

అక్షర దర్బార్, పరకాల : రైతులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు. రైతు దినోత్సవం సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని ఆశతో మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో పాటు యంత్రాలు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు అందజేయాలని కోరారు. రైతు లందరికీ న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా రుణమాఫీ చేసి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలపాలని కోరారు.

అమెరికాలో మాదన్నపేట

విద్యార్థి మృతి

- వంశీ మృతిపై పలు అనుమానాలు



అక్షరదర్బార్, కమలాపురం: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన బండి వంశీ అమెరికాలో అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఓ యూనివర్సిటీలో ఎమ్మెస్ చేయడానికి ఏడాదిన్నర క్రితం అమెరికా వెళ్లిన వంశీ అక్కడే చదువు కుంటూ పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి అతను ఉంటున్న అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో కారు సీట్లో శవమై కనిపించాడు. మర్నాడు ఉదయం అతని స్నేహితులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతిని తెలుసుకున్న అతని తల్లి దండ్రులు ఏం జరిగిందో తెలియక కన్నీరు మున్నీరవుతున్నారు. వంశీ మృతి విషయాన్ని కమలాపూర్ మండల బీజేపీ నేతలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేలా చొరవ తీసుకోవాలని, ఘటనపై దర్యాప్తు చేయించాలని కోరారు. వంశీ మృతితో మాదన్నపేటలో విషాదం నెలకొంది.

విషఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత

- మహాముత్తారం మండలం లో సంఘటన
- అప్రమత్తమైన ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలింపు

అక్షర దర్బార్, కాటారం :పాఠశాల సమీపంలో ఓ చెట్టుకు ఉన్న కాయలు తినే కాయలు అనుకుని వాటిని తిన్న ఎనిమిది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లి ప్రైమరీ స్కూల్ లో సోమవారం చోటు చేసుకుంది.ఆ పాఠశాలలో చదువుతున్న వినయ శ్రీ, రుత్విక్, వర్షన్, వైష్ణవి, హర్ష, హర్షిత, మహాలతి, శ్రీ వైష్ణవి అనే విద్యార్థులు స్కూల్ కాంపౌండ్ పక్కనే ఉన్న అడవి ఆముదం కాయలను అనుకోకుండా తినగా కొద్ది సేపటి తర్వాత ఒక్కసారిగా అస్వస్థకు గురి కావడంతో ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యా రు.స్పందించిన ఉపాధ్యాయులు స్థానిక పీహెచ్‌సీకి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స చేసి 108సహాయంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు.విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , డీఈఓ, ఎంఈఓలు పరామర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీయగా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. సకాలంలో విద్యార్థులను గమనించి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించిన పీఎమ్టీలు స్వామి, సుధాకర్, సుజాత, మల్లారెడ్డి, సదానందం, చంద్రయ్యను అధికారులు అభినందించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

ప్రజావాణికి 175 దరఖాస్తులు

- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య
- ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

అక్షరదర్బార్, హనుమకొండ: వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు

కేసీఆర్ కు పేరొస్తదని పనులను ఆపిండ్రు

- మాజీమంత్రి టి హరీష్ రావు
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పరిశీలన

అక్షరదర్బార్, వరంగల్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేరొస్తదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ఆపేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీష్ రావు ఆరోపించారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్ తదితరులతో కలిసి వరంగల్ లో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వరంగల్ ను హెల్త్ సిటీగా తీర్చిదిద్దాలని గొప్ప ఆలోచనతో కేసీఆర్ ఇక్కడ 24 అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టినట్లు హరీష్ రావు చెప్పారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా నిర్మించాలని ఎప్పటికప్పుడు కేసీఆర్, తాను సమీక్షించి 84 శాతం పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. మిగతా 16 శాతం పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయటం లేదని, ఈ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తిచేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని ఏవో సాకులు పెట్టి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపుతున్నారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ఏదాదిగా వరంగల్ హెల్త్ సిటీ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. ఇప్పటికైనా వరంగల్ హెల్త్ సిటీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. హరీష్ రావు వెంట బీఆర్ఎస్ నేతలు రాకేష్ రెడ్డి, రవి, సదానందం తదితరులు ఉన్నారు.

గుంతలో పడి రెండు దుక్కిటెద్దులు మృతి

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని కందికొండ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. తొడుసు వీరన్న అనే రైతుకు చెందిన రెండు దుక్కిటెద్దులు రహదారి పనులకోసం ఉపయోగించే మట్టిం కోసం తీసిన భారీ గుంతలో పడి మరణించాయి. వీటి పైనే ఆధారపడి వ్యవసాయం చేసుకునే పేదరైతు కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

మృతి చెందిన దుక్కిటెద్దులను పరిశీలిస్తున్న గ్రామస్తులు

మృతుడి కుటుంబానికి బొంపల్లి పరామర్శ

అక్షరదర్బార్, పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో సోమవారం ఉదయం గుండెపోటుతో పులి ఎలాగౌడ్ మరణించారు. ఆయన పార్థ దేహానికి వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు పూలమాలవేసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పులి దేవేందర్, రవీందర్, నరేందర్, సట్ల నర్సయ్య, చంద్రమౌళి, పెరుమండ్ల యాదగిరి, సట్ల యాదగిరి, చిన్న యాదగిరి, మండల్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ఉదుతబోయిన కృష్ణ మాసాని భాస్కర్, సాంబయ్య, సిరిపోతు సంపత్, బిక్షపతి, ఈద కొమురయ్య, దాసరి లింగయ్య, కానిగంటి శంకరయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బొంపల్లి దేవేందర్ రావు

క్రీడా ప్రాంగణం.. నిరంతరం మూసివేత

- తాళం వేస్తున్న హెచ్‌ఎం
- క్రీడలు నేర్చుకోవడం ఎలా?

అక్షర దర్బార్, తొర్రూరు: గత ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో గ్రామాల్లో, పట్టణ కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ప్రభుత్వ హైస్కూల్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో లక్షల రూపాయల ఖర్చు చేసినట్లు బిల్లులు పెట్టుకొని క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన కనీస వసతులు దేవుడెరుగు. కనీసం ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా హైస్కూల్ హెచ్‌ఎం గేటుకు తాళం వేసుకొని వెళ్లడం పట్ల క్రీడాకారులు మండిపడుతున్నారు. గత కొంత కాలంగా హెచ్‌ఎంను రెక్వెస్ట్ చేస్తున్నా గేటుకు తాళం వేయడమేనంటూ.. స్కూల్ మైదానంలో మీకేం పని అంటున్నాడని ఆరోపిస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి క్రీడాకారులకు ఆడుకోవడానికి వీలుగా గేట్ తాళం తీయించాలని డిమాండ్ చేస్తున్నారు.

గేటుకు తాళం వేసి ఉన్నట్లు చూపుతున్న క్రీడాకారులు

ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

మాక్ డ్రిల్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారము ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూలమాల వేశారు అనంతరం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సింగరేణి వివిధ విభాగాల స్టాల్స్ ను ముఖ్య అతిథిగా హాజరై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ స్టాల్స్ లలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత జరుగుతున్న తీరు, సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమానికి చేసిన కృషి సంస్థ ఆర్థిక స్థితిగతులను తదితర అంశాలను సమగ్రంగా తెలిపే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. సింగరేణియులు, పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి స్టాల్స్ ను తిలకించారు. జిల్లా కేంద్రంలో సింగరేణి వేడుకలు ఘనంగా నిర్వహించారు.